నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్ డివిజన్, హైదరాబాద్ సిటీ-1 పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈలు నాగేశ్వర రావు, వినోద్‌కుమార్ తెలిపారు. అహోబిల్‌మఠ్, టీయూ, ఏపీపీఎస్‌సీ, జగదీశ్‌మా ర్కెట్ పరిధుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, హర్రాజ్‌పెంట పరిధిలో 12నుంచి 1 గంట వరకు, నెహ్రూనగర్ పరిధిలో 11 నుంచి 1 గంటల వరకు, మౌలానా ఆజాద్‌నగర్, డీడీకాలనీ, కపాడియా, ఏపీఎస్‌ఈబీ ఈఫ, రోజరీ కాన్వెంట్, పరిశ్రమ్ భవన్ పరిధుల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి ప్రత్యేకపూజలు


వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన నిర్వాహకులు, ఈవో అన్నపూర్ణ

చిక్కడపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): విష్ణుమూర్తికి ఎంతో ఇష్టమైన తొలి ఏకాదశి సందర్భంగా చిక్కడపల్లి వేంక టేశ్వరస్వామి ఆలయం భక్తు లతో కిటకిటలాడింది. ఆది వారం భక్తులు క్యూలో నిల్చుని స్వామివారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆల యంలో కల్యాణోత్సవం, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు జరిగాయి. ఆలయ వ్యవస్థాపక వంశీయుడు రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు శ్రీనాథ్‌గౌడ్, కీర్తి దంపతులు, ఈవో అన్నపూర్ణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. వివేక్‌నగర్ అంజనేయస్వామి ఆలయం కల్యాణమండపంలో వేంకటేశ్వరస్వామిని, ఆర్టీసీక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి ఆలయం ఆవరణలోని కోదండరామాలయం మందిరంలో భక్తులు స్వామివారిని దర్శించు కున్నారు. వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పూజలు నిర్వహించారు.

నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి చర్యలు: ఎమ్మెల్యే


చిక్కడపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గం సమ గ్రాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. గాంధీనగర్ డివిజన్ మాల బస్తీలో అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్‌ను అక్కడి నుంచి తరలించాలని స్థానిక బస్తీవాసులు ఎమ్మెల్యే గోపాల్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో ఆయన ఆదేశాలమేరకు అధికారులు, సిబ్బంది స్తంభాన్ని అక్కడినుంచి తరలించి, వేరేచోట ఏర్పాటు చేశారు. సంతోషంతో బస్తీవాసులు ఆదివారం ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను బస్తీకి ఆహ్వానించి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువనేత ముఠా జైసింహ, డివిజన్ అధ్య క్షుడు ముడారపు రాకేశ్‌కుమార్, పోతుల శ్రీకాంత్, ముఠా నరేశ్, ముచ్చకుర్తి ప్రభాకర్, ఆకుల శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, మాలబస్తీ అధ్యక్షుడు గడ్డం మధుసూదన్, జి.వెంకటేష్, సునీల్‌కుమార్, విజయ్‌కుమార్, కృష్ణ, జగదీశ్, రమేష్, వినోద్, మల్లేష్, బబ్బి, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నల్లకుంట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో కురిసిన వర్షంతో సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, నందరాజ్‌గౌడ్ స్తూపం వద్ద రహదారిపై భారీ వృక్షం కూలిపోయింది. ఆ సమయంలో రాకపోకలు లేకపోవడంతో పెనుప్ర మాదం తప్పింది. దీంతో ఆ రహదారిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్ప డింది. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని జీహెచ్‌ఎంసీ ఎమర్జెన్సీ స్క్వాడ్‌ను రప్పిం చారు. చెట్టు కొమ్మలను తరలింపచేశారు. దీంతో ఈ రహదారిలో తిరిగి రాకపో కలు కొనసాగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షా కాలంలో డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు నెలకొన్న వెంటనే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, జీహెచ్‌ఎంసీ అధి కారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

రాంనగర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఈనెల 7వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గల చాకలి ఐలమ్మ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు జేఏసీ చైర్మన్ సుల్తాన్‌యాదగిరి తెలిపారు. ఆదివారం జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ఉద్యమకారులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల డిమాండ్ల పరిష్కారం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు.




పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాగమారుతిశర్మ, జనార్ధనమూర్తి తదితరులు

సాహిత్యాన్ని సామాజిక శ్రేయస్సుకు ఉపయోగించేవారు రుషితుల్యులు

చిక్కడపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): సాహిత్యాన్ని సామాజిక శ్రేయస్సు కోసం ఉపయోగించేవారు రుషితుల్యులు అని సీబీఐ న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతిశర్మ అన్నారు. ఇనాక్ అలాంటివారు అని ప్రశం సించారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తాహంలో భాగంగా ఆదివారం సామాజిక దార్శనికులు పరిశో ధకులు ఆచార్య కాత్యాయనీ విద్మహే రచించిన కొలకలూరి ఇనాక్ సాహితీ దృక్పథం గ్రంథావిష్కరణ సభ గానసభ అధ్యక్షులు కళా జనార్ధనమూర్తి అధ్యక్ష తన జరిగింది. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జస్టిస్ నాగమారుతిశర్మ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆచా ర్యులు కాసీం, వంశీ రామరాజు, సాహితీవేత్త త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్య కళాపీఠం వ్యవస్థాపకుడు రామదాసు మృతి



చిక్కడపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్య కళాపీఠం వ్యవస్థాపకుడు చిక్కా రామ దాసు(75) ఆదివారం రాత్రి మరణించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి పార్శిగుట్టలోని నివాసంలో మృతిచెందారు. ఆయనకు భార్య, ఐదుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. బట్టల వ్యాపారం చేస్తూనే తెలుగు భాష అభ్యున్నతికి తనవంతుగా తెలుగు సాహిత్య కళాపీఠాన్ని స్థాపించి కార్యక్ర మాలు చేపట్టారు. ఆయన జన్మదినం రోజునే మరణించడంతో కుటుంబ స భ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. సోమవారం ముషీరాబాద్‌లోని శ్మశానవాటి కలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

బర్కత్‌పుర, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా ఏ ఒక్క హామీ ఆచరణకు నోచుకోలేదన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీకి బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం, రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. హామీలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోతే స్థానిక సంస్థలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఉద్యమకారుల ఫోరం పోటీ చేస్తుందని ఆయన హెచ్చరించారు.

శాకాంబరీగా మహాకాళి
అమ్మవారు దర్శనం



ఆషాఢమాసం బోనాల సంద ర్భంగా అంబర్‌పేట మహంకాళి దేవాలయంలో అమ్మవారు శాకాంబరీగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. - రాంనగర్

అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ కృషి

ఎమ్మెల్యే ముఠా గోపాల్


ఇందిరానగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గోపాల్, జైసింహ

ముషీరాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరా టాలు చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రా మ్ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం బాబుజగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని బీఆర్‌ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు ఆధ్వ ర్యంలో నిర్వహించారు. డివిజన్‌లోని ఇందిరాన గర్‌లో గల బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, భోలక్ పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, సుమన్, నందగిరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

- అంటరానితనం, కులవివక్షపై బాబుజగ్జీవన్‌రామ్ చేసిన కృషి మరువలేనిదని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్ రావు కొనియాడారు. భోలక్‌పూర్ రంగానగర్‌లోని బాబూజగ్జీవన్‌రా మ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ నాయకులు ముప్పిడి నర్సింగ్‌రావు, సుక్క నాగేష్, గోరేభాయ్, బీజేపీ నాయకులు రవి కుమార్, శ్రీధర్ తదిత రులు పాల్గొన్నారు.
- ఇందిరానగర్‌లో దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, దిశా కమిటీ సభ్యుడు నందగిరి నర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భరత్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేఎల్ సత్యనారాయణ, భాస్కర్, రాజు, చింటూ, భరత్ తదితరులు పాల్గొన్నారు.
- గాంధీనగర్ డివిజన్ అరుంధతీనగర్‌లో బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ముషీరాబాద్ ఎమ్మెల్యే గోపాల్, కార్పొరేటర్ ఎ.పా వనివినయ్‌కుమార్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు అభిషేక్‌కెన్నడీ, నేతలు మారిశెట్టి నర్సింగ్‌రావు, టీజేఎస్ గ్రేటర్ అధ్యక్షుడు ఎం.నర సయ్య, బస్తీ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్‌యాదవ్ నివాళులర్పించారు.


జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేవైఎం ముషీరాబాద్ కన్వీనర్ గడ్డం నవీన్ తదితరులు

రాంనగర్: బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బాబు జగ్జీ వన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివని బీజేవైఎం ముషీరాబాద్ కన్వీనర్ గడ్డం నవీన్ పేర్కొన్నారు. ఆదివారం రాంనగర్ డివిజన్‌లో ని హరినగర్ చౌరస్తాలో బీజేవైఎం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రా మ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. గడ్డం నవీన్ బాబు జగ్జీవన్‌రా మ్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్, దళిత సంఘాల నాయకులు గండి కృష్ణ, గజ్జెల సూర్యనారా యణ, తాండ్ర మురళి, గజ్జెల రాజశేఖర్, విజయ్‌కృష్ణ, లాల్; నర్సిం హులు పాల్గొని నివాళులర్పించారు.


గాంధీనగర్ కార్పొరేటర్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్

బోనాల పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్


రాంనగర్/కవాడిగూడ, జూలై 6 (ఆంధ్రజ్యోతి): బోనాల పండ గను జంటనగరాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ సూచించారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని శ్రీకట్టమైసమ్మ దేవా లయంలో బీజేపీ సికింద్రాబాద్ మహాకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌ డ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి మాట్లాడారు. బోనాల పండగను ప్రశాంతంగా జరిగేలా బీజేపీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. బోనాల పండగ ఏర్పా ట్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు మురళీధర్‌రావు, మర్రి శశిధర్‌రెడ్డి, నాయకులు శ్యాంసుంద ర్‌గౌడ్, కార్పొరేటర్లు కె.రవిచారి, జి.రచనశ్రీ, సుప్రియానవీన్‌గౌడ్, సరళ, దీపిక, నాయకులు మేకల సారంగపాణి, జమల్‌పూరి నందు, గాజుల కిరణ్, జైపాల్‌రెడ్డి, కుషాల్‌గౌడ్; భరత్‌భూషణ్, రఘువీర్, నితిన్‌గౌడ్, ఆయూష్, సుమిత్, ఉపేందర్, జక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుషాల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆది వారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, బీజేపీ మహం కాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ కట్టమైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. వారిని కుషాల్‌గౌడ్, బీజేవైఎం ముషీరాబాద్ నియోజ కవర్గం జాయింట్ కన్వీనర్ సురేష్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు ఆయాశ్ ఘనంగా సన్మానించారు. - (ముషీరాబాద్)

ట్యాంక్‌బండ్‌పై అక్రమ పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు

- గాంధీనగర్ ట్రాఫిక్ సీఐ వెంకటలక్ష్మి


అక్రమ పార్కింగ్ చేసిన వాహనాలను తరలిస్తున్న సీఐ, సిబ్బంది

కవాడిగూడ, జూలై 6(ఆంధ్రజ్యోతి): ట్యాంక్‌బం డ్‌పై రాత్రి సమయాల్లో రోడ్లపై అక్రమపార్కింగ్ చేసి ట్రాఫిక్ జామ్, ప్రమాదాలకు కారణమవుతున్న పలువురు వాహనదారులపై కేసులు నమోదు చేసి, చర్యలు తీసు కుంటున్నట్లు గాంధీనగర్ ట్రాఫిక్ సీఐ పి.వెంకటలక్ష్మి తెలి పారు. ఇందులో భాగంగా ట్యాంక్‌బండ్‌పై నో పార్కింగ్ స్థలాల్లో వాహనాలను పార్కింగ్ చేసిన వాహనదారులపై చర్యలు తీసుకొని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. పలు వాహ నాలను సీజ్‌చేసి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వీకెండ్ సమయాల్లో నిత్యం సందర్శకులతో రద్దీగా ఉండే ట్యాంక్‌బండ్‌పై నో పార్కింగ్ స్థలాల్లో అక్రమంగా పార్కింగ్ చేసి ఇతర వాహనదారులకు ఇబ్బం దులు కలిగిస్తున్నారన్నారు. మరికొన్ని సమయాల్లో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. అక్రమ పార్కిగ్‌తో మిగతా ప్రజలకు ఏర్పడే ఇబ్బందులపై పార్కింగ్ చేసిన వాహనదా రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వీకెండ్ సమాయాల్లో ట్యాంక్‌బండ్‌కు వచ్చే సందర్శకులు తమ వాహనాలను పార్కింగ్ స్థలాలలోనే పార్కింగ్ చేయాలని, నో పార్కింగ్ స్థలాలలో పార్కింగ్ చేయవద్దని ఆమె సూచిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్‌ఐలు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం


భోలక్‌పూర్ సిద్దిక్‌నగర్‌లో షర్బత్ పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు అక్లక్ హుస్సేన్ తదితరులు

ముషీరాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): త్యాగానికి ప్రతీకగా నిలిచే మొహర్రం పండుగను ఆదివారం ముషీరాబాద్‌లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లింలు ఉపవాస దీక్షలో ఉండి మసీదులకు వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. పీర్లను ఊరేగించారు. ఆ సందర్భంగా భక్తులు పీర్లకు సాగతం పలుకుతూ దట్టీలు సమర్పించి పూజలు చేశారు. భోలక్‌పూర్ సిద్దిక్‌నగర్‌లో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు అక్లక్ హుస్సేన్ ఆధ్వర్యంలో షర్బత్‌పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రజీఉద్దీన్, ఫియాజ్, వాజీద్ హుస్సేన్, మానీ, జబ్బార్ పాల్గొన్నారు. ముషీరాబాద్ దాయార మార్కెట్ వద్ద ప్రముఖ సంఘసేవకుడు సలీం ఆధ్వర్యంలో ప్రజ లకు షర్బత్ పంపిణీ చేశారు.

హరినగర్‌లో షరబత్ పంపిణీ


ప్రజలకు షరబత్‌ను పంపిణీ చేస్తున్న సీఐ

రాంనగర్: మొహర్రం పండగను పురస్కరించు కుని ఆదివారం బీఆర్‌ఎస్ నగర సీనియర్ నాయ కుడు వహేద్‌అలీ ఆధ్వర్యంలో రాంనగర్ డివిజన్‌లో ని హరినగర్ చౌరస్తాలో ప్రజలకు షరబత్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముషీరాబాద్ పీఎస్ సీఐ రాంబాబు హాజరై ప్రజలకు షరబత్, మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షహేద్; బడే మియా, జావేద్‌ఖాన్ తదిత రులు పాల్గొన్నారు.

'అమరవాది'పై ప్రజాస్వామ్య విజయం

తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ప్రక్షాళన కమిటీ నేతలు


సమావేశంలో కోర్టు ఇచ్చిన తీర్పు పత్రాలను చూపిస్తున్న ఉపేందర్, శ్యాంసుందర్, నాగేశ్వరరావు తదితరులు

నల్లకుంట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): 11 ఏళ్లుగా ఎన్నికలు నిర్వ హించకుండా అమరవాది లక్ష్మీనారాయణ ఆధిపత్యం కొనసాగించిన వైనంపై తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యులంతా ఏకీకృతమై న్యాయం కోసం ప్రయత్నిస్తే తుదకు సదరు ఎన్నికలపై హైకోర్టు తీర్పుతో ప్రజా స్వామ్య విజయం అని ఆర్యవైశ్య మహాసభ నేతలు స్పష్టం చేశారు. ఆర్యవైశ్య మహాసభ బైలాస్ ప్రకారం రెండు సంవత్సరాలకు ఒక సారి ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా తన తొత్తులనే ఎన్నికల అధికారిగా నియమించి అక్రమాలకు అమరవాది తెరలేపారని ఆరోపించారు. ఆది వారం హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ ప్రక్షాళన కన్వీనర్ మొగుళ్లపల్లి ఉపేందర్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు మిడిదొడ్డి శ్యాంసుందర్, కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు యాదా నాగేశ్వరరావు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ మాట్లాడారు. చివ రకు ప్రజాస్వామ్యం గెలిచిందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీతో ఎన్నికలు పెట్టాలని కోర్టు ఆర్డర్ ఇచ్చిందని వారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్నికలు అధికారికి కోర్టు తీర్పు కాపీ ఇచ్చా మని త్వరలో ఎన్నికలు బైలా ప్రకారం నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అమరవాదది బుద్ధి తెచ్చుకుని ప్రజాస్వామ్యబ ద్ధంగా ఎన్నికలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు ఆగిరి వెంకటేశం, నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎల్‌వీ. కుమార్, జగిత్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు పుల్లూరి సత్యనారాయణ, టీపీసీసీ సభ్యులు చంద్రశేఖర్, మునుగోటి రమేష్, కోరుట్ల మార్కెట్ డైరెక్టర్ అల్లాడి శ్రీనివాస్, వెల్దండ మండల అధ్యక్షుడు ఉప్పు ఆంజనే యులు, వంగూర్ మండల అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, రంగారెడ్డి జిల్లా నాయకుడు పోలా విష్ణు తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్ ఆర్యవైశ్య భవన్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, రాజమౌళిగుప్తా

సామాజిక సేవలో వైశ్య ఫెడరేషన్ ముందంజ

ముషీరాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) ముందంజలో ఉందని ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆదివారం ఐవీఎఫ్ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని ముషీరాబాద్‌లోని వైశ్య హాస్టల్ ప్రాంగణంలో రక్తదాన శిబిరం, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన విశ్వనాథన్ కార్తి కేయకు సన్మానం తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ... దేశంలోని వైశ్యులందరినీ ఏకం చేయాలనే సంకల్పంతో ఐవీఎఫ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా విశ్వనాథన్ కార్తికేయకు రూ.10వేల ఆర్థిక సహాయం చేసి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ గంజి రాజ మౌళిగుప్తా, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్‌గుప్తా, ఐవీఎఫ్ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి నారాయణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు రవికు మార్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో ఘనంగా తొలి ఏకాదశి

ముషీరాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదినం సంద ర్భంగా ఆదివారం ముషీరాబాద్‌లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెలుగు వారి తొలిపపండుగ తొలిఏకాదశి సందర్భంగా తెల్లవారుజామునే ఆల యాలకు వెళ్లి భక్తులు పూజలు చేశారు. గాంధీనగర్‌లోని సంఘమేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. ముషీరా బాద్‌లో మహాకాళి దేవాలయంలో ముషీరాబాద్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయ కుడు పి.శ్రీధర్‌చారి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వై.చం ద్రమౌళి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. దేవునితోటలోని భవాని శంకర ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మేడి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు చేశారు.


నాట్యకళాకారులను అభినందిస్తున్న కసిరెడ్డి వెంకటరెడ్డి, రవళిఆర్ట్స్ రమేష్ తదితరులు

ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్యప్రదర్శనలు

చిక్కడపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): జనతా సేవా సమితి, మహబూబ్‌న గర్, రవళి ఆర్ట్స్ అకాడమి, కూచిపూడి నృత్యనీరాజనం సంస్థల ఆధ్వర్యంలో ఆది వారం త్యాగరాయగానసభలో నిర్వహించిన శాస్త్రీయ నృత్యప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. కవి, పద్యనాటకాల దర్శకులు వరకవుల నరహరిరాజుకు నివాళిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకస్తుతి, బ్రహ్మాంజలి, జతి స్వరం, పలుకే, ముద్దుగారే, కొలువైతివా, కృష్ణశబ్దం, స్వరసుందర, దశావతార శబ్దం, నమశ్శివాయతే అంశాలను మేఘన, వీణా మాధురి, సరయు, భవాని, పి.సహస్ర, సృజన, దీక్షిత, మనస్విని, జిత్య, హరిణి, మనస్వి, సహస్ర ప్రదర్శిం చారు. కళాకారులను ప్రముఖ సాహితీవేత్త డా.కసిరెడ్డి వెంకటరెడ్డి, రవళి ఆర్ట్స్ రమేష్ తదితరులు అభినందించారు.

సహాయ ఉపకరణాలకు ఆసక్తి చూపని దివ్యాంగులు

ఓల్డ్‌మలక్‌పేట జూలై 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా అందించే సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు ఈ నెల 5వ తేదీతో ముగిసింది. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నా కొన్ని రకాల సహాయ ఉప కరణాలపై దివ్యాంగులు ఆసక్తి చూపలేదు. హైదరాబాద్ జిల్లాకు 449 వివిధ రకాల ఉపకరణాలు కేటాయించగా కేవలం 273 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 16 రకాల ఉపకరణాలు ఉన్నాయి. వాటిలో కొన్నింటికి మాత్రమే దివ్యాంగుల నుంచి డిమాండ్ ఉంది. బ్యాటరీతో నడిచే మినీ ట్రేడింగ్ ఆటో వెహికిల్స్‌కు ఎక్కువ డిమాండ్ ఉంది. హైదరాబాద్ జిల్లాకు ఈ వాహనాలు కేవలం 3 మూడు మాత్రమే కేటాయించగా.. 46 మంది దరఖాస్తు చేసుకున్నారు. రెటిరోఫిటెడ్ మోటర్ వెహికిల్స్ కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. 102 కేటా యించగా 122 దరఖాస్తులు వచ్చాయి. డిగ్రీ చదివే విద్యార్థులకు 32 ల్యాప్‌టా ప్‌లు కేటాయించగా.. 11 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ట్యాబ్‌లు 24 కేటాయించగా.. నాలుగు దరఖాస్తులు వచ్చాయి. టెక్నికల్ విద్యనభ్యసించే హయ్యర్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఏఐ టెక్నాలజీ ల్యాప్‌టాప్‌లు 16 కేటాయిం చగా.. 13 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.

త్యాగధనుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ

చిక్కడపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఒకే దేశం, ఒకే ప్రధాని, ఒకే రాజ్యాంగం శ్యామాప్రసాద్‌ముఖర్జీ ఆశయమని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావ నివినయ్‌కుమార్ అన్నారు. బీజేపీ వ్యవస్థాపకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం డివిజన్‌లోని అశోక్‌నగర్ స్ట్రీట్‌నెంబర్ 2 బూత్‌నెంబర్ 272 పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. బీజేపీ నేతలు వినయ్ కుమార్, నవీన్‌కుమార్, వినయ్‌ప్రసాద్, శ్రీకాంత్, వీఎస్టీ రాజు, నర్సింగ్‌రావు, శివ కుమార్, శ్రీనివాస్, ప్రకాష్‌యాదవ్, ఆనంద్‌రావు, సత్యేందర్, నర్సింహ, సాయికు మార్, నీరజ్, యాదగిరి, రాజేందర్, సుక్క యాదగిరి, రహమత్‌అలీ, సంధ్యా రాణి, క్రాంతి, పూర్ణ, సంయుక్తరాణి, లక్ష్మీ, కాలనీవాసులు పాల్గొన్నారు.


శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

బర్కత్‌పుర :స్వర్గీయ శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆది వారం కాచిగూడ డివిజన్ అభివృద్ధి కార్యాలయం నింబోలిఅడ్డలో కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బల్వీర్, సుభాష్‌పటేల్, క్షీరసాగర్, వాసు, బి.భీమ్‌రాజ్, ఆర్. సంతోష్, ఆనంద్, రవియాదవ్, రాము, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

13న అరుణాచలానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

బర్కత్‌పుర, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని అరుణచలం యాత్రకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు కాచిగూడ ఆర్టీసీ డిపో మేనే జర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 13న సాయంత్రం 6 గంటలకు కాచిగూడ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఈ బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. కాణిపాకం, వేలూరులోని గోల్డెన్ టెంపులు, అరుణచలం పుణ్యక్షేత్రాలు సందర్శించవచ్చని తెలిపారు. ఒక్కొక్క యాత్రికుడు రూ.4,200 టికెట్ తీసుకోవాలని అన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి: ఎమ్మెల్యే

రాంనగర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధచూ పాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌సూచించారు. ఆదివారం బాగ్‌లిం గంపల్లిలోని సుందరయ్య పార్కులో గచ్చిబౌలికి చెందిన రివియా వాస్క్యులర్ ఇనిస్టిట్యూట్, వాకర్స్ క్లబ్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో మోకాళ్ల నొప్పులు, వెన్ను నొప్పి, బీపీ, షుగర్ ఇతర వ్యాధులపై ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మనోహర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు మన్నె దామోదర్‌రెడ్డి, వి.నాగభూషణం, ఆర్.వివేక్, రమేష్‌రెడ్డి, హౌస్‌ఫెడ్ డైరెక్టర్ కిషన్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు శంకర్ ముదిరాజ్, ముచ్చ కుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.